

# జమిలి.. దంగల్

## నగరంలో పెరిగిన పొలిటికల్ హీట్

**వన్ నేషన్..వన్ ఎలక్షన్‌పై కేంద్రం కసరత్తు**

**'వన్ నేషన్-వన్ ఎలక్షన్' బిల్లును మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనుందనే వార్తలతో రాజకీయ వేడి రాజుకుంది**

**అక్టోబర్‌లో ఎన్నికలు జరిగేనా..? మంత్రి కేటిఆర్‌తో చిట్‌చాట్ వార్తలు**

**ఎమ్మెల్యే అభ్యర్థులపై ఖర్చుల భారం : క్యాడర్ పట్టుకోసం తంటాలు**

ఉప్పల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : నగరంలో అసెంబ్లీ ఎన్నికల హడావిడి కనిపించడం లేదు. బిఆర్ఎస్ పార్టీ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించి తాము ముందు వరుసలో ఉన్నామని ప్రకటించగా, బిజెపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు కూడా ఎన్నికల సన్నాహాక సమావేశాల్లో మునిగిపోయాయి. బిజెపి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా, కాంగ్రెస్ పార్టీ జాబితా ఢిల్లీకి చేరినట్లు వార్తలు వస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనతో కొన్ని నియోజకవర్గాలో పార్టీ అసంతృప్తి నేతలు బయటకు వస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని తప్పించి మరో నేత బండారి లక్ష్మారెడ్డికి పార్టీ అధిష్టానం టిక్కెట్ ఇచ్చింది. దీంతో మొదట అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పార్టీ అధినాయకత్వంపై తిరుగుబాటు స్వరం వినిపించారు. కొద్ది రోజులగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధి నాయకత్వం కూడా ఆయనతో చర్చలు జరిపేందుకు ముందుకు రావడం లేదని సమాచారం. మరో వైపు ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి, ఎం.పరమేశ్వర్‌రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డిల మధ్య సయోధ్య కుదరకపోతే మూడో వ్యక్తిని రంగంలోకి దింపవచ్చని వార్తలు వస్తున్నాయి. మరో వైపు ఎల్‌బినగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై మరో సీనియర్ నేత రామ్మోహన్‌గౌడ్ తిరుగుబాటు చేశారు. తన భార్యను ఎమ్మెల్యే బరిలో నిలుపుతున్నట్లు సోమవారం మీడియా ముందు ప్రకటించారు. స్థానిక కార్పొరేటర్లకు, ఎమ్మెల్యేకు మధ్య కోల్డ్‌వార్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే విధంగా మల్కాజిగిరి నియోజవర్గంలో కూడా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు టిక్కెట్ కేటాయించినా ఆయన పార్టీ అధినేతలపై పై విమర్శలు చేయడంతో ఆయనను తప్పించేయోచనలో ఉన్నట్లు సమాచారం.



**ఎమ్మెల్యే అభ్యర్థులపై ఖర్చుల భారం..** ఎన్నికలు అక్టోబర్‌లో జరిగే అవకాశం లేదని మంత్రి కేటిఆర్ మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడినట్లు ప్రచారం కావడంతో ఇప్పటికే ప్రచారానికి రంగం సిద్ధం చేసుకుంటున్న కొందరు అభ్యర్థులు మరికొద్ది రోజుల వేచి చూడాలని భావిస్తున్నారు. పార్టీ కిందిస్థాయి నేతల ఖర్చులు, వాహనాలు, కరపత్రాల పంపిణీ తదితర పనులు ఆచితూచీ చేస్తున్నారు. కొందరు అభ్యర్థులు ప్రచార రథాలను సైతం సిద్ధం చేసుకున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నేత బండారి లక్ష్మారెడ్డి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన అయూష్మాన్‌భవ పథకం కింద ఇన్సూరెన్స్ చేయిస్తున్నారు. ఇది ఆయనకు కలిసివస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే లక్షకు పైగా మందికి ఇన్సూరెన్స్ చేయించినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రతి రోజు క్యాడర్‌ను నిలుపుకునేందుకు రోజు వారి ఖర్చులతో కొందరు అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.



# హైదరాబాద్ వార్త





## పంచముఖి నాగేంద్రునిపై బాలాపూర్ గణేష్

**విజయవాడ దుర్గమ్మ టెంపుల్ సెట్టింగ్‌లో గణేష్ మండపం**

సరూర్‌నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: లడ్డూ వేలాల్లో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణనాథుడు ఈ సారి పంచముఖి నాగేంద్రునిపై ఆసీనుడై భక్తులకు దర్శనమియ్యనున్నారు. ప్రతి సంవత్సరం విభిన్న రూపంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి వారు గణనాథుని భారీ విగ్రహాన్ని తయారు చేయిస్తుండడం విశేషం. అయితే ఈ సారి ఐదు తలల పాముపై ఆసీనుడైన గణేషుడు కళ్లు, చెవులు కదుపుతూ భక్తులకు దర్శనమిచ్చేలా ఉత్సవ నిర్వాహకులు విగ్రహాన్ని ధూల్‌పేట్‌లో తయారు చేయిస్తున్నారు. ముఖ్యంగా ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే గణేష్ మండప సెట్టింగ్ ఈ సారి విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయ నమూనాలో ఏర్పాటు చేస్తున్నారు. వీటికి సంబంధించి ఉత్సవ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్‌రెడ్డి నమూనాలను విడుదల చేశారు.



ఓయులో మంగళవారం డైనమిక్ లైటింగ్ సిస్టంను మూడుకోట్ల రూపాయలతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు

# సిటీలో సిఎన్‌జి కొరత

**బంకుల వద్ద ఆటోలు, కార్లు బారులు**

**ప్రతికిలోకు రూ.10 అదనంగా వసూలు**

**కొలతల్లోనూ మోసం చేస్తున్న యజమానులు**

**చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న తూనికలు, కొలతలశాఖ**



హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త: మహానగరంలో సిఎన్జీ దోపిడీ తారాస్థాయికి చేరింది. పెట్రోల్,డీజీల్ ధరలను సాకుగా చేసుకుని సీఎనీ జ బంకులు అడ్డగోలు దోపిడీకి తెరలేపాయి. కొరత తీవ్రంగా ఉందంటూ వినియోయోగదారుల జేబులు లూటీ చేస్తున్నారు. ఒక కిలో సీఎన్జీపైన రూ.10అదనంగా దండుకుంటున్నారు. దీంతో ఆటోవాలాలే తీవ్రంగా నష్టపోతున్నారు. అక్రమ వసూళ్లపై నిలదీసే వినియోగదారులకు కొరత ఉంది..స్టాక్ లేదంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో వినియోగదారులు తప్పనిసరిగా అదనంగా చెల్లించుకోవాల్సి వస్తోంది. నగరంలో గత కొంత కాలంగా ఈఅక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గ్రేటర్‌లో సుమారు 25 కంప్రెస్ట్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) బంకులు ఉన్నాయి. ఒక్కోబంకు ద్వారా 6వేల కిలోల వరకు విక్రయించే సామర్థ్యం ఉంది. కానీ డిమాండ్‌కు తగినంత అదుబాటులో లేకపోవడంతో 3వేల నుంచి 4వేల వరకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం నగరంలో కిలో సీఎన్జీ రూ.96 చొప్పున లభిస్తోంది. కానీ బంకుల నిర్వాహకులు దీనికి మరో రూ.10అదనంగా వసూలు చేస్తున్నారు. నగరంలోని నాగోల్, లక్డీకపూల్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మియాపూర్, అల్వాల్, ఉప్పర్‌పల్లి తదితర ప్రాంతాల్లో సీఎన్‌జీ బంకుల్లో అదనపు వసూళ్ల పర్వం కొనసాగుతుందని పలువురు ఆటోవాలాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌లో ప్రస్తుతం 1.40లలక్షల ఆటో రిక్షాలు ఉన్నాయి. వీటిలో 80వేలకు పైగా సీఎన్‌జీపైనే ఆధారపడి తిరుగుతున్నాయి. మరోవైపు సుమారు 2లక్షలకు పైగా కార్లు సీఎన్‌జీ వినియోగిస్తున్నాయి. డిమాండ్‌కు తగిన విధంగా సరఫరా లేకపోవడం వల్ల బంకుల వద్ద రాత్రింబవళ్లు రద్దీ కనిపిస్తుంది. బంకుల నిర్వాహకులకు ఈడిమండ్ఒక అవకాశంగా మారింది. బదీంతో అక్రమార్జనకు తెరలేపారు. సాధారణంగా ఒక ఆటో సిఎన్జీకిట్‌కు 4కిలోల సామర్థ్యం మాత్రమే ఉంటుంది. సిఎన్‌జీ నింపుకునన ప్రతిసారి రూ.40 చొప్పున అదనంగా చెల్లించాల్సి వస్తుందని ఆటోడ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకకార్లలోని ట్యాంకర్ల సామర్థ్యం 10కిలోలవరకు ఉంటుంది. కానీ 8కిలోలే నింపుతారు.

**కొలతల్లోనూ మోసాలు..**

మరోవైపు సీఎన్‌జి కొలతల్లోనూ మోసాలు ఉన్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఒకకిలో సిఎన్‌జీ కొనుగోలు చేస్తే 850గ్రాముల వరకే లభిస్తుందని పేర్కొంటున్నారు. ఆటోడ్రైవర్లు 4కిలోల సిఎన్‌జీని కొను గోలు చేస్తే 300గ్రాములకుపైగా తడగ్గిస్తున్నారు. సాధార ణంగా పెట్రోల్, డీజీల్ బంకుల్లో తూకాల్లో మోసాలు ఉన్నట్లుగానే సిఎన్‌జీ బంకుల్లోనూ మోసాలు ఉన్నట్లు ఆటో సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

**అరకొర సరఫరా..** గ్రేటర్‌లో డిమాండ్‌కు తగిన బంకులు, సిఎన్‌జీ సరఫరా లేక తీవ్రమైన కొరత నెలకొంటుంది. శామీర్‌పేట్‌లో మదర్‌స్టేషన్‌ను నిర్మించి అందుబాటులోకి తెచ్చినప్పటికీ గ్రిడ్ నుంచి గ్యాస్ కొరత ఫలితంగా స్టేషన్‌కు డిమాండ్‌కు తగ్గ సరఫరా లేదు. వాస్తవంగా హైదరాబాద్ నగరంలో ప్రజారవాణాకు వినియోగించే 85వేల ఆటోలు,7500 బస్సులు, 2లక్షలకార్లు,క్యాబ్‌లు, ట్యాక్సీలు కలిపి రోజుకు సగటున 8లక్షలకిలోల సీఎన్జీ అవసరమని అంచనా.కానీ డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా లేకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు.

## మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రత అవార్డులు



అవార్డులను ప్రకటిస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

తార్నాక, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :దక్షిణ మధ్య రైల్వేలోని వివిద డివిజన్లలో విధి నిర్వాహణలో అప్రకమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వహించిన పలువురికి మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను జీఎం అరుణ్‌కుమార్ జైన్ మంగళవారం అందజేశారు. రైల్ నియంలో వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో కలిసి జరిగి భద్రతా సమీక్షా సమూవవేశంలో జీఎం అరుణ్‌కుమార్ జైన్ అందజేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ముగ్గురికి, విజయవాడ డివవిజన్‌లో 4గురికి, నాందేడ్ డివిజన్‌లో ఒకరికి, గుంటూర్ డివవిజన్‌లో ఒకరికి జీఎం ఆవార్డులను జీఎం అందజేశారు. ఇందులో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, గేట్‌మ్యాన్ మొదలైన ఉద్యోగులకు జీఎం అవార్డులను అందజేసి అభిందించారు. అనంతరం జీఎం భద్రత, సమయపాలన ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఎమ్ఎమ్‌టీఎస్ సేవల సమయ పాలనపై దృష్టి సారించాలని, రైళ్ల రద్దులను తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందించాలని జీఎం సూచించారు.

## 22 మందికి తెలుగు వర్సిటి పురస్కారాల ప్రదానం



పురస్కారాలు అందుకున్న ప్రముఖులు

సైఫాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం-2021 సంవత్సరానికిగాను వివిధ రంగాలలో విశేష కృషి చేసిన ప్రముఖులకు కీర్తి పురస్కారాలను ముఖ్యఅతిధులు అందజేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల పేరిట నెలకోల్పిన స్మారక పురస్కారాలు, కీర్తి పురస్కారాలను, 5 వేల నగదు, ప్రసంశ పత్రాలతో ప్రముఖులను సత్కరించడం జరిగింది. రెండోవరోజు మంగళవారం పురస్కారం ప్రదానోత్సవంలో భాగంగా 22 మంది ప్రముఖులకు కీర్తి పురస్కారాలను అందజేశారు. ఈ కార్య క్రమానికి చంద్రశేఖరే ంధ్ర, సరస్వతి విశ్వ మహావిద్యాలయం చాన్సలర్ ఎస్.జయరామరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అలాగే తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు కిషన్‌రావు, రిజిస్ట్రార్ పి.రమేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాణి సతీ మందిరంలో వైభవంగా ఉత్సవాలు



శ్రీ రాణి సతీ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

చార్మినార్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : పాత బస్తీ ఘాన్సీ బజార్ ఝూలాలోని శ్రీ రాణి సతీ మందిరంలో రెండు రోజుల పాటు ఎంతో వైభవంగా ఉత్సవాలు జరగనున్నాయి.ఈ నేపధ్యంలోనే రాణి సతీ మందిరాన్ని అందంగా అలంకరించారు. చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ మంగళవారం ఝూలాలోని శ్రీ రాణి సతీ మందిరాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. మందిరం నిర్వాహకులు ఎసిపి రుద్రభాస్కర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందిరం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## హాసన్‌నగర్‌లో కొండ చిలువ కలకలం

మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 12 ప్రభాతవార్త : అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హాసన్‌నగర్‌లో కొండ చిలువ కలకలం రేపింది.లారీ పారి ్కంగ్ చేసి ఉన్న స్థలం నుంచి శబ్దం రావటంతో లారీ డ్రైవర్లు,భయభ్రాంతులకు గురియ్యారు.లారీ డ్రైవర్లు వెతకగా దాదాపు 20 అడుగుల పొడవుగల భారీ కొండ చిలువ లారీ పార్కింగ్ చేసి ఉన్న ప్రదేశంలో కనిపించింది.కొండ చిలువ అడవులను విడిచి పెట్టి హాసన్‌నగర్‌లోకి రావటంతో ప్రజలు పెద్ద ఎత్తున చూడటానికి వచ్చారు.సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు కొండ చిలువను పట్టుకుని తీసుకెళ్లటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చిలువ వచ్చి ఉండవచ్చునని ప్రజలు భావిస్తున్నారు.

# దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన జరిపించాలి

**ఢిల్లీ ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్**



మాట్లాడుతున్న ప్రొఫెసర్ యోగేంద్రయాదవ్, నరేందర్‌గౌడ్, వినోద్‌కుమార్, సూర్యారావు తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలని చట్టసభల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని సామాజిక కార్యకర్త రాజకీయ విశ్లేషకులు (ఢిల్లీ)ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి సంక్షేమంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ అధ్యక్షతన బిసిల సమస్యలపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. దీనికి యోగేంద్ర యాదవ్‌తోపాటు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, బిసి కులాల ఐక్యవేదిక అధ్యక్షులు కాటం నర్సింహ్మాయాదవ్, బిసిమహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, బిసిసమాజ్ వ్యవస్థాపకులు సంగెం సూర్యారావు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని విద్యా, ఉద్యోగ, రంగాల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అలాగే మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బిసియువతకు పారిశ్రా మిక విదానంలో రిజర్వేషన్లు కల్పించడంతోపాటు విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ పథకంలో పదివేల ర్యాంక్ సిస్టం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈసమా వేశంలో బెక్కం వెంకట్, వంగారాములు, జి.కిరణ్‌కు మార్, బొల్లం లింగమూర్తి, మట్టారాజు యాదవ్, గిరగ ని బిక్షపతి, భీమగాని సౌజన్య, పాలకూరి స్వప్న పాల్గొన్నారు.

# భూ తగాదాలే హత్యకు కారణం

**రెక్కీ నిర్వహించి పథకం ప్రకారం హత్య : డిసిపి గిరిధర్**



హత్యకు గురైన చాట్ల వేణుగోపాల్ (ఫైల్ ఫోటో)

జవహర్‌నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : గత శనివారం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్యకు గురైన చాట్ల వేణు కేసు మిస్టరీని పోలీసులు చేధించారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ ఎస్ఓటి డిసిపి గిరిధర్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2010 లో మాజీ సైనికుడి భార్య అయిన సత్యవతి వద్ద చాట్ల శ్రీశైలం, మంద లక్ష్మీనారా యణ, పరంకుశం లక్ష్మణ్, సుబ్రహ్మణ్యంలు కలిసి 10 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. రెండు సంవత్స రాలు నలుగురి మధ్య భూ వ్యవహారం సజావుగా సాగింది. 10 ఎకరాలలో ప్లాట్లుగా విభజించి లక్ష్మి నరసింహ స్వామి పేరుతో కాలనీని ఏర్పాటు చేశారు. తర్వాత ప్లాట్ల పంపకాలలో తేడా రావడంతో గొడవలు ప్రారంభమయ్యాయి. చాట్ల శ్రీశైలం, మంద లక్ష్మీనారా యణలు ఒకటై పరంకుశం లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం లను కాలనీకి రాకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో శ్రీశైలం కుమారుడు చాట్ల వేణుగోపాల్ కాలనీలోని ప్లాట్లపై అజమాయిషి చేయడం ప్రారంభించాడు. కాలనీలోకి ఎవరిని రానివ్వకుండా డామినేట్ చేసేవాడు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలపై పలు కేసులు నమోదవడంతో పాటు ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టుకోవడం జరిగింది. దీంతో రెండు వర్గాల వారు మాట్లాడుకుని సంధి చేసుకున్నారు. తిరిగి గత కొంతకాలంగా ప్లాట్ల విషయంలో గొడవలు ప్రారంభమయ్యాయి. లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం లను కాలనీకి రాకుండా వేణుగోపాల్ కట్టడి చేశాడు. దీంతో వేణుగోపాల్ పై పగ పెంచుకున్న పరంకుశం లక్ష్మణ్(55) అతని కుమారుడు పవన్ తో సంప్రదించి వేణుగోపాల్ అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో పరాంకుశం పవన్(26) అతని మిత్రులు శివరాత్రి సురేష్(27) అలియాస్ జంబు అలియాస్ జంపన్న, జగదీష్ (26)అలియాస్ వికాస్ మల్లె బోయిన సాయికిరణ్ (25)లతో సమావేశమై లక్ష్మీ నరసింహ కాలనీకి చెందిన స్థలము మాదేనని వేణును హతమరిస్తే ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున నగదుతో పాటు ప్లాట్లు ఇచ్చేందుకు ఒప్పందం కోరుచున్నారు. వీరికి పరంకుశం లక్ష్మణ్ కూడా డబ్బులు, ప్లాట్లు ఇస్తామని మాట ఇవ్వడంతో నిందితులు శనివారం ఉదయం నుండి వేణుగోపాల్ ను అనుసరించారు. హత్య చేసేందుకు అవసరమైన ఆయుధాలను నగరంలోని ఎర్రగడ్డ మార్కెట్ నుంచి కొనుగోలు చేసి తీసుకువచ్చారు. వేణుగోపాల్ కోసం మాటు వేసిన నిందితులు జవహర్ నగర్ లోని నోబుల్ స్కూల్ వద్ద మిర్చీలు కొనుగోలు చేసి తన మిత్రులతో కలిసి ఇంటికి వెళుతున్న వేణుగోపాల్ ను గమనించారు. వెంటనే శివరాత్రి సురేష్ ద్విచక్ర వాహనంపై మిగతా ముగ్గురు కారులో వేణుగోపాల్ ను అనుసరించారు. చెన్నాపురం చెరువు దగ్గరికి రాగానే వేణుగోపాల్ ద్విచక్ర వాహనాన్ని కారుతో బలంగా ఢీకొట్టారు. దీంతో వేణుగోపాల్ అతని మిత్రులు కింద పడిపోయారు. కారులోంచి దిగిన పరంకుశం పవన్ వేట కొడవలితో దాడి చేసి కత్తితో గొంతు కోశారు. వేణుగోపాల్ చనిపోయాడని నిర్ధారించుకున్న నిందితులు అక్కడ నుంచి మరో కారులో పారిపోయారు. సమాచారం అందుకున్న జవహర్ నగర్ పోలీసులు హత్య జరిగిన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. రెండు మూడు గంటల్లోనే హత్య ఎవరు చేశారు, ఎందుకు చేశారని నిద్దరనకు వచ్చినట్లు డీసీపీ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు కృషి : మంత్రి తలసాని



సంజీవయ్య నగర్ బస్తీ దవాఖానలో ఉన్న మందులను పరిశీలిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మెడికల్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: పేద ప్రజలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, రోగాలతో బాధపడుతున్న ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 5వ వార్డు సంజీవయ్య నగర్‌లో,7వ వార్డు తిరుమలగిరిలో ఆరోగ్య మహిళా కేంద్రం, 3వ వార్డు అన్నా నగర్‌లో యూపిహెచ్‌సి, 2వ వార్డు సిబిఎన్ నగర్‌లో ఏర్పాటు చేసిన బస్తీ దావఖానాలను మంత్రి తలసాని, టీఎస్.ఎం.ఎస్.ఐ.డిసి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి,కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు వైద్య సేవల కోసం వేలా రూపాయల ఖర్చుతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకూడదన్నారు. ఆయా బస్తీలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకట్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్.శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహా, పనస సంతోష్, సదానంద్ గౌడ్, నారాయణ, దేవులపల్లి శ్రీను, ఎం.షర్విన్, సృజన్ ముదిరాజ్,మురళీ యాదవ్, భాస్కర్ ముదిరాజ్,కిరణ్,కుమార్ పాల్గొన్నారు.

## అర్హతను బట్టి విద్యుత్ కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలి



జిటియస్ కాలనీ వద్ద విద్యుత్ కార్మికుల సమస్యల సాధనకై రిలే నిరాహార దీక్షలు చేస్తున్న తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : గత కొన్నేళ్ళుగా అర్టిజన్లుగా విధులు నిర్వహిస్తున్న విద్యుత్ కార్మికులకు తమ అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని టీఎస్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జె.బస్వరాజ్ డిమాండ్ చేశారు. అర్టిజన్ల న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోరుతూ మంగళవారం వెంగళరావు నగర్ డివిజన్‌లోని విద్యుత్ స్కాడా కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈసందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు 24గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేస్తుందంటే అది విద్యుత్ కార్మికుల శ్రమ ఫలితమేనని చెప్పారు. అందువల్ల ఆర్టిజన్లను జెఎల్‌ఎం. జూనియర్ అసిస్టెంట్స్, సబ్ ఇంజనీర్లుగా ప్రమోషన్లు ఇస్తూ జీవో విడుదల చేయాలన్నారు. అదేవిధంగా 33 11కెవి సబ్‌స్టేషన్లలో నాలుగవ ఆపరేటర్‌ను వాచ్‌మెన్లను నియమించాలని మెయింటెన్స్ గ్యాంగ్, ఎంఆర్‌టీ, టీఆర్ఈ కార్మికుల సంఖ్యను పెంచాలని, అగ్రిమెంట్ కార్మికులను, సెక్యూ రిటీ గార్డులను అర్టిజన్లుగా గుర్తించి గ్రేడ్ 2 వేతనం ఇవ్వాలని, బిల్ కలెక్టర్స్, మీటర్ రీడర్లు, ఎస్‌పీఎం, పిపఎలకు జీవో 11 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని విధుల్లో మృతి చెందిన అర్టిజన్ కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తదితర 15డిమాండ్లను తెలియజేశారు. రెండురోజుల పాటు నిర్వహించే ఈ దీక్షను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. కాగా యూనియన్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సీపిఎం, సిఐటీయు నేతలు జె.స్వామి, ఆర్.అశోక్, టి.సాయిశేషగిరి రావులు తమ మద్దతును తెలియజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నేతలు టి.వెంకన్న, జి.మహేష్, సిహెచ్.శ్రావణ్‌కుమార్, జి.రవీంద్రబాబు, ఆర్.లింగన్న, బి.బీరయ్య, ఆర్.నవీన్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, సురేష్, పాల్గొన్నారు.

## టాక్సీడ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మర్రి రాజశేఖర్ రెడ్డి



టీఆర్ఎస్ కె.వి. ట్రేడ్ యూనియన్ నాయకులతో సమావేశమైన మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: టాక్సీ వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ టాక్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్ కుమార్, మహ్మద్, మహేందర్‌రెడ్డిలతో సమావేశమయ్యారు. 2019-20లో కరోనా వైరస్ కారణాలతో వాహనాలు నడపక ఇంటి వద్దే ఉన్నామని, ఈఎంఐలు చెల్లించకపోతే తమ ఆస్తులను జప్తు చేస్తామని బ్యాంక్‌ల యజమానులు వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ముఖ్య మంత్రి కేసీఆర్, కేటీఆర్‌ల దృష్టికి తెచ్చి టాక్సీ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టాక్సీ డ్రైవర్లకు ప్రభుత్వం అందజేస్తున్న 5 లక్షల ప్రమాద బీమా కూడా వర్తింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కేవీ నాయకులు నాగరాజు, నరేశ్, ఉపేంద్ర, రఘు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడలో కార్పొరేటర్ పాదయాత్ర



అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: కైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని హిమాయత్‌నగర్ డివిజన్‌లోగల హదర్‌గూడలో స్థానిక కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ మంగళవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మమేకమై కాలనీవాసులు, అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశమైనారు. ముఖాముఖి లో వారు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, మంచి నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెరిగిన జనాభకు అనుగుణంగా పాత పడిన డ్రైనేజీ పైప్‌లైన్‌ను తొలగించి కొత్త లైన్‌లు వేయాలని, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు మెరుగుపరచాలని, తాగునీరు సరఫరా సమయాన్ని పెంచాలని, చెట్లు కొట్టివేయడం, కుక్కల బెడదను నివారించాలని కాలనీ వాసులు ఆమెకు విజ్ఞప్తి చేశారు. అక్కడక్కడ ఉన్న చెత్తను తొలగించాలని కార్పొరేటర్ సంబంధిత మున్సిపల్ ఆఫీసర్ తిరుపతిని పిలిపించి వారి సిబ్బందితో చెత్తను తొలగించడం జరిగింది. రోడ్లపై చెత్తా చెదారం లేకుండా చూడాలని ఆమె పారిశుద్ధ్య కార్మికులను కోరారు. అలాగే వాటర్ వర్క్స్ అధికారి మహేందర్‌రెడ్డిని ఆమె పిలిపించి కొత్త డ్రైనేజీ లైన్‌లను వేయాలని, ఇందుకోసం సర్వే చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని అపార్ట్‌మెంట్ వాసులు శర్మ, రజనీరెడ్డి, రాజేష్, బిజెపి నాయకులు నర్సింగ్‌గౌడ్, జెక్కి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ రాష్ట్ర గిరిజన్ అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షులు బి.నాగేశ్వరరావు**



ధర్నా నిర్వహిస్తున్న తెలంగాణ ట్రైబల్ స్కూల్స్ అండ్ హాస్టల్స్ డైలీ వేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

ధర్నాచౌక్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టల్స్‌లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాన రాష్ట్ర గిరిజన అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షులు బి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర గిరజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్-ఛలో ఇందిరాపార్కు కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ టైమింగ్ స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. విఆర్‌ఓలను గిరిజన సంక్షేమ శాఖ నుండి తొలగించాలని, 30శాతం పీఆర్‌సీ కలుపుతూ ప్రతినెల 5వ తేదీ లోగా జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతన బకాయిలన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. డైలీవేజ్ ఉద్యోగులలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సిబ్బంది హాజరయ్యారు.

## వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ఇంటికి వెళ్లడం ఖాయం

**అంబర్‌పేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసోజు నాగభూషణం**



ప్రసంగిస్తున్న అంబర్‌పేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసోజు నాగభూషణం

హైదరాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని సిఎం కెసిఆర్ మోసం చేశారని అంబర్‌పేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసోజు నాగభూషణంచారి విమర్శించారు. మంగళవారం డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 ఎన్నికలముందు అనేక సంక్షేమ పథకాలు, వాగ్దానాలు చేసిన కెసిఆర్ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగభృతి రూ.3016, కేజీ టు పీజీ, డబుల్‌బెడ్‌రూమ్, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్య, 25వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ తదితర సమస్యలను పరిష్కరించినపాపానపోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణం, ప్రశ్నాపత్రాల లీకేజీ, లిక్కర్‌స్కాం, ఇలా అనేకమైన మోసాలపై బిజెపి బుధవారం ఉదయం 10 గంట నుంచి 14వ తేదీ ఉదయం 10 గంటల వరకు 24గంటల పాటు ఇందిరాపార్కు వద్ద కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరాహారదీక్ష చేస్తున్నారని, కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ద్విచక్ర వాహనాల నిందితుని అరెస్టు

**మూడు వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

కంటోన్మెంట్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: సికింద్రాబాద్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఓ వ్యక్తిని గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ కె.మురళీధర్ తెలిపిన వివివరాల ప్రకారం ఓల్డ్ సఫిల్ గూడ, భరత్ నగర్ ప్రాంతానికి చెందిన పిల్లి శివకుమార్, అలియాస్ బొట్టు అశోక్ (40), అనే వ్యక్తి నగరంలోని వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన వాహనాలను దొంగిలి స్తున్నాడు. మంగళవారం తెల్లవారు జామున దొంగిలించిన ద్విచక్రవాహనంపై చిలుకలగూడ చౌరస్తా నుంచి వెళ్తుండగా గోపాలపురం పోలీసులు అనుమానాస్పదంగా తనిఖీ చేసి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి 3 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ బి.వి.కౌశిక్ దర్యాప్తు చేస్తున్నారు.

## 1827 నర్సింగ్ పోస్టులను భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోవర్ధన్

సైఫాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:గతంలో రాష్ట్ర ప్రభుత్వం 5,204 నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని, దీనికి తోడుగా మరో 1827 పోస్టులు కలిపి మొత్తంగా భర్తీ చేయాలని తెలంగాణ నర్సింగ్ జెఏసి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఏసి ప్రతినిధులు గోవర్ధన్, సూర్య, రామాంజనేయమ్మ, ప్రసన్న, జ్యోతి తదితరులు మాట్లాడుతూ ఈ 1827 పోస్టులకు రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందని, అంతేకాక ఈ పోస్టులను కలపడం ద్వారా అభ్యర్థులు ప్రిపరేషన్ అయ్యే బాధ తప్పుతుందని, కాలం కలిసి వస్తుందని, అభ్యర్థులు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే శ్రమ ఉండదన్నారు. అలాగే అభ్యర్థులకు సర్వీస్‌ను భట్టి వేయిటేజీ మార్కులు వేయాలన్నారు. కరోనా సమయంలో ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేసే నర్సులు కూడా ఎంతో సేవలు అందించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ విషయంలో రాష్ట్ర మంత్రులు కెటిఆర్, హారీష్‌రావు జోక్యం చేసుకుని అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

## యాదవ సంఘం భవనం నిర్మాణం కోసం 25లక్షల కేటాయింపు



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారాకు అభినందనలు తెలుపుతున్న యాదవ సంఘం సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పిస్తామని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం కూకట్‌పల్లి యాదవ సంఘం భవన నిర్మాణం కోసం కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 25లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో అన్ని కులాలకు అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ వారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృసి చేస్తుందని చెప్పారు. నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత బిడ్డల్లా చూసుకుంటానని సోదరులు సోదరీమణులు పెద్దలు అందరికీ ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందుంటానని చెప్పారు. ఈ సందర్భంగా యాదవ సంఘం భవనానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు యాదవ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిసిలకు బిజెపి 50శాతం అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

**బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి జాతీయ బిసి సంక్షేమసంఘం వినతి**



కిషనరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణ,రామాదేవి,నీలం వెంకటేష్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీఎన్నికల్లో బిసిలకు 50శాతం టికెట్లు కేటాయించాని బిసిసంక్షేమ సంఘం జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా గుజ్జకృష్ణ మాట్లాడుతూ మరికొద్దిరోజుల్లో బిజెపి అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించనున్న నేపథ్యంలో జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు కిషన్‌రెడ్డిని కలిసి పలుఅంశాలపై చర్చించినట్లు తెలిపారు. అసెంబ్లీ సీట్ల కేటాయింపులో బిసి అభ్యర్థులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి 50కిపైగా టికెట్లు ఇవ్వాలని, అలాగే పార్లమెంట్‌లో బిసిబిల్లు, జనగణనలో కులగణన, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ వంటిఅంశాలపై త్వరలో హైదరాబాద్‌కు రానున్న బిజెపి అగ్రనాయకులతో చర్చించి నిర్ణయం తీసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈప్రతినిధి బృందంలో బిసిమహిళా సంఘం నేషనల్ కన్వీనర్ రమాదేవి, యూత్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బిసిరక్షకదళ్ చైర్మన్ ఉదయ్‌నేత ఉన్నారు.

## గాంధీ కళశాల ముందు వైద్య విద్యార్థుల బైఠాయింపు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్తః సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థులు కళశాల ముందు బైటాయించారు. సస్పెండ్ చేసిన వైద్య విద్యార్థులపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా కాలేజీలో చేరిన వైద్య విద్యార్థులను రాత్రి సమయాల్లో హాస్టల్ రూమ్స్‌లో సీనియర్‌లు గత వారం రోజులుగా ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారు. వేదింపులు భరించలేక జూనియర్‌లు కళశాల యాంటీ ర్యాగింగ్ కమిటీతో పాటు ఢిల్లీలోని యూజీసీ యాంటీ ర్యాగింగ్ సెల్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. యూజీసీ యాంటీ ర్యాగింగ్ సెల్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీ, డీఎంఈకి ఈమెయిల్ పంపించారు. దీంతో కళశాలలో ఉన్న యాంటీ ర్యాగింగ్ కమిటీ సోమవారం సమావేశమయ్యారు. అంతకుముందు అంతర్గత విచారణ చేప్టారు. జూనియర్‌లు తాము ర్యాగింగ్‌కు గురైన విధానాన్ని విచారిచడంతో పాటు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీంచాలని కోరుతూ ర్యాగింగ్ పాల్పడిన సీనియర్ల వివరాలను అందుకు సంబంధించిన ఆధారాలను అందించడంతో ర్యాగింగ్‌కు పాల్పడిన పది మంది వైద్య విద్యార్థులను సంవత్సరం పాటు కళశాల, హాస్టల్ నుంచి డీఎంఈ రమేష్ రెడ్డి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. గతంలోనే విద్యార్థులు, వారి తల్లితండ్రులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించినప్పటికి ర్యాగింగ్ చేయడం పట్ల డీఎంఈ సీరియస్‌గా స్పందించారు. అయితే మంగళవారం ఉదయం వైద్య విద్యార్థులు జూనియర్‌లు, సీనియర్‌లు అందరు కలిసి కళశాల ముందు బైటాయించారు. సస్పెండ్ చేసిన విద్యార్థులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. దాదాపు గంట సమయం పాటు మౌనంగా కూర్చున్నారు. అయితే ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో కళశాల సిబ్బంది వైద్య విద్యార్థులకు సర్దిచెప్పారు. ప్రిన్సిపాల్ వచ్చిన తరువాత చర్చించుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు.

**ఇన్స్‌స్పెక్టర్ కౌన్సిలింగ్..** జూనియర్‌లపై ర్యాగింగ్ పాల్పడిన కారణంగా గాంధీ కళశాల ముందు బైటాయించిన కారణంగా చిలకలగూడ పోలీసులు కళశాల వద్దకు చేరుకున్నారు. చిలకలగూడ ఇన్స్‌స్పెక్టర్ మట్టంరాజు ప్రిన్సిపాల్ లేని కారణంగా ఎలాంటి ఆందోళన జరిపినా ప్రయోజనం ఉండదని విద్యార్థులకు తెలిపారు.

## సెట్విన్ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ, డిప్యూటీ స్పీకర్ పద్మారావు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్తః రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ మంగళశారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఏర్పాటు చేసిన సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని, సెట్విన్ కేంద్రాన్ని సందర్శించారు. వివిధ వృత్తులకు సంబంధించిన శిక్షణా కార్యాకలాపాలను ఆరా తీశారు. బ్యూటీషియన్, కంప్యూటర్స్, మొబైల్ రిపేరింగ్, సీసీ కెమెరా వైరింగ్, కుట్లు, అల్లికలు, హోటల్ మేనేజ్‌మెంట్ తదితర కోర్సులకు సంబంధించిన శిక్షణ వివరాలను అధికారులు వివరించారు. వివరాలు తెలుసుకున్న ఆయన ప్రశంసించారు. అనంతరం మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌ను, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రభుత్వ పాఠశాల, కాలేజీ భవన స్థలాన్ని, ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పరిశీలించారు. ఇందుకు సంబందించిన నిధులు, నిర్మాణ తీరును డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ వివరించారు.

### మెట్టుగూడ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ రాసూరి సునిత



మెట్టుగూడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : మెట్టుగూడ డివజన్ పరిధిలోని గోవిందాపూర్ బస్తీలో కార్పొరేటర్ రాసూరి సునిత్ జీహెచ్‌ఎంసీ ఏఈ శశీధర్‌రెడ్డితో కలిసి పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ప్రజలతో వారు మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోవిందాపూరంలో సెవరేజ్ పైపులైన్ పనులను వినియక చవితి పండుగ తరువాత ప్రారంబించనున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. డివజన్‌లో ఎక్కడ సమస్య ఉన్నా తాము తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ రాసూరి సునిత పేర్కొన్నారు.

### ఆరోగ్యమిత్రలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆరోగ్యమిత్రలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలంగాణ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం ఆరోగ్యమిత్రల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి కుమార్, గోలి నాగరాజు, బొజ్జ నాయక్, లింగస్వామి, రవీందర్, స్వామి లక్ష్మారెడ్డి, పరుశు రాములు, ఆరోగ్యమిత్రలు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధికి కృషి



వినయకుమార్‌ను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్‌కు అభినందన సత్కార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నగర నాయకుడు మద్దూరి శివాజీ, బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, నేతలు నరేశ్, రవికుమార్, సీనియర్ నాయకులు సికె.శంకర్, పార్థసారథి, శ్రీకాంత్, ముత్యాలు, దామోదర్, ఎం.ఉమేశ్, ఆకుల సురేందర్, సత్తిరెడ్డి, ప్రకాశ్‌యాదవ్, ఎ.అనిల్‌కుమార్, నవీన్‌కుమార్, మదన్మోహన్, మద్దూరి శివాజీ, శ్రీనివాస్, బుర్ర రాజ్‌కుమార్, సాయికుమార్, లక్ష్మణ్‌యాదవ్, రెహ్మాత్‌ఆలీ, ఆరుణ్‌కుమార్, ఆనంద్‌రావు, దోనేటి సత్యం, భరత్, సత్యేందర్, సంతోష్‌కుమార్, యాదగిరి, నవీన్, సాయికృష్ణ, సంపత్‌యాదవ్, ప్రశాంత్, సతీష్, తేజ, రవీందర్, తులసీ, మంగమ్మ, స్వప్న, సంయుక్తరాణి తదితరులు పాల్గొన్నారు. తదితరులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వచ్చిన అభినందించారు. బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ ఆశీర్వాదంతో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వినయకుమార్ వివరించారు.

## వినాయకచవితి పండుగ శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలి

**గాంధీనగర్ ఏసిపి కె రవికుమార్**



గణేష్ మండప నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తున్న గాంధీనగర్ ఏసీపీ కే.రవికుమార్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: ఈనెల 18న జరుపుకోబోయే వినాయక చవితి పండుగను ప్రజలందరూ ఆనందంగా శాంతి యుతంగా జరుపుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని గాంధీనగర్ ఏసీపీ కే.రవికుమార్ తెలిపారు. మంగళవారం దోమలగూడలోని జ్యోతినగర్ కమ్యూనిటీహాల్ నందు గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మన హైదరాబాద్ నగరంలో నిర్వహించే గణేష్ ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఈనెల 18 నుండి తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ గణేష్ నవరాత్రులలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పూర్తి కట్టుదిట్టమైన ఏర్పాట్లు పోలీస్‌శాఖ చేస్తోందని వివరించారు. గణేష్ మండప నిర్వాహకులు కూడా పోలీసులతో సహకరించి, మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిమర్జన సమయంలో కానీ ఉత్సవాలలో కానీ ఎవరికీ ఇబ్బంది కలుగకుండా కలసి మెలసి ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో దోమలగూడ సీఐ డి.శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఐలు ఎన్.సాయికృష్ణ, కే.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 19 లక్షలతో నిర్మించనున్న పైప్‌లైన్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

హైదరాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సీఈ కాలనీలో 19 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న మంచినీటి పైప్‌లైన్‌కు మంగళ వారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెలే కాలనీ పాదయాత్ర నిర్వహించారు. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజల కోరిక మేరకకు పలు చోట్ల సిసి రోడ్లు నిర్మాణం చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

## చార్మినార్ బిజెపి టిక్కెట్ కోసం దరఖాస్తుల వెల్లువ

చార్మినార్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రానున్న ఎన్నికల్లో పోటీ చేయటానికి నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర బిజెపి కార్యాలయంలో తమ దరఖాస్తులు అందజేశారు. పన్నెండు మంది బిజెపి నాయకులు ఈ సారి చార్మినార్ నియోజకవర్గం నుంచి బిజెపి తరుపున పోటీ చేయటానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చార్మినార్ నియోజకవర్గం నుంచి బిజెపి తరుపున పోటీ చేసిన సీనియర్ బిజెపి నాయకులు టి.ఉమామహేంద్ర రెండవ స్థానంలో నిలిచారు. గత ఎన్నికల్లో చార్మినార్ నియోజకవర్గంలో బిజెపికి డిపాజిట్ దక్కగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్ కూడ దక్కలేదు. కాగా ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయటానికి బిజెపి నాయకులు టిక్కెట్ కోసం ఇప్పటికే తమ ప్రయత్నాలు చేస్తున్నారు. గోల్కొండ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి టి.ఉమామహేంద్ర రెండవ సారి ఎన్నికల్లో పోటీ చేయటానికి ధరఖాస్తు అందజేశారు. ఉమామహేంద్రతో పాటు గోల్కొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎం.కుమార్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చేతన్ సూరి, కార్యవర్గ సభ్యురాలు మేఘారాణి అగర్వాల్, గోల్కొండ జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు నితా ప్యారిక్, మైనార్టీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, సీనియర్ బిజెపి నాయకులు జి.హనుమంతరావు, నరేష్ అవస్థి, ఉమేష్ సింగానియా, అశోక్ సేన్, అశోక్ గాంధీ, మనోజ్ ప్రసాద్‌లు టిక్కెట్ కోసం ధరఖాస్తులు చేసిన వారిలో ఉన్నారు. చార్మినార్ నియోజకవర్గంలోని బిజెపి నాయకుల మధ్య తీ వ్ర విభేధాలు ఉండటంతో గ్రూపులుగా విడి పోయి టిక్కెట్ కోసం తమ ప్రయత్నాలు జోరుగా చేస్తున్నారు. పార్టీ అధిష్టానం చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తుందో వేచి చూడాల్సిందే.

**బహదూర్‌పుర కాంగ్రెస్ టిక్కెట్ కోసం ధరఖాస్తులు చేసిన కాంగ్రెస్ నాయకులు**

**యాకుత్‌పుర..** పాతబస్తీ బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయటానికి ఆరు మంది కాంగ్రెస్ నాయకులు తమ దరఖాస్తులు పార్టీ అధిష్టానానికి అందజేశారు. ప్రస్తుత బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి షేక్ కలీం, టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి కన్వీనర్ పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్), సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అసద్, యూసుఫ్ దానిస్, మహ్మద్ అబ్దుల్ రెహ్మాన్, మహ్మద్ సిరాజ్ ఖాన్‌లు బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టిక్కెట్ కోసం ధరఖాస్తులు అంద జేసిన వారిలో ఉన్నారు. పార్టీ అధిష్టానం ఎవరిని ఎంపిక చేసిన బహదూర్‌పుర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి కన్వీనర్ పులిపాటి రాజేష్ కుమార్ తెలిపారు.

## పథకాలను ప్రతి ఇంటికి చేరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



రామారావు నగర్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి చేరేలా నాయకులు కార్యకర్తలు తమ వంతు కృషిచేయాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శివాజి నగర్, రాధాకృష్ణ నగర్, గణేష్ నగర్, వి.రామారావు నగర్, రామారావునగర్, హరి నగర్ బస్తీలలో స్థానిక కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా అడుగడుగున మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికివెళ్ళి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరుచేయడం జరిగిందని పాదయాత్రలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరైన పేదలు స్వయంగా ఎమ్మెల్యే వద్దకు వచ్చి వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. తాము ఇళ్ళు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని ముఖ్యమంత్రి కేసీఆర్ పేదవాడి సొంతింటి కళ నెరవేరేలా డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించి ఇవ్వడం తమ కెంతో ఆనందంగా ఉందని అందుకు ఎమ్మెల్యేకు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఈప్రాంతంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రామారావు నగర్‌లో నాలా నిర్మించేందుకు 20కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని స్థానికంగా ప్రజలు తాము ఎన్నో ఏళ్ళుగా ఈసమస్యపై ఎంతో మంది ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్ళిన పరిష్కారం కాని సమస్య ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ చొరవతో పనులు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ బిఆర్ఎస్ అద్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, నియోజక వర్గం బిసి సెల్ అధ్యక్షులు నాగుల సత్యం, డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి, రామారావునగర్ అధ్యక్షులు బి.వెంకటయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, చైర్మన్ రామకృష్ణ, అడ్వైజర్ కృష్ణ, నర్సింహా, నారాయణ, యాదగిరి, ఆవుల సంజీవ, రాము యాదవ్, నర్సింహా, రామ్‌రెడ్డి, రాజ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## అర్హులందరికి కళ్యాణలక్ష్మీ చెక్కులు ఇస్తాం: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణి చేసి లబ్ధిదారులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు అందజేస్తామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఎకె ప్లాజా ఫంక్షన్‌హాల్‌లో 206 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1లక్ష 116లు చొప్పున రూ.2,06,23,896లు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాలేరు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో సిఎం కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలని తెలియజేశారు. ఎంతో మంది నిరుపేదలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని చెప్పారు. పేదింటి పెండ్లికి బిఆర్ఎస్ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. ఇలాంటి సంక్షేమ పథకాలు గతంలో అంబర్‌పేట నుంచి ప్రతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు అమలు చేయలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక అంబర్‌పేట నియోజకవర్గాన్ని సంక్షేమంలోనే కాకుండా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మ, రెవెన్యూ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీ ఐడియాలోజీ సెంటర్‌లో భవన నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతి : మల్లు రవి



బోయిన్‌పల్లిలో గాంధీ ఐడియాలోజీ సెంటర్‌లో జరుగబోయే నిర్మాణాలకు కంటోన్మెంట్ నుంచి అనుమతి పత్రాలు తీసుకుంటున్న కాంగ్రెస్ నేత మల్లు రవి తదితరులు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలోజీ సెంటర్‌లో భవన నిర్మాణం పనులు చేపట్టేందుకు కంటోన్మెంట్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంగళవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం నుంచి అనుమతి పత్రాలు తీసుకునేందుకు పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, భూపతిరెడ్డి, కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నేత డిబి.దేవేందర్‌లు కార్యాలయానికి వచ్చి అనుమతి పత్రాలను బోర్డు ఇంజనీర్ల నుంచి తీసుకున్నారు. ఈ నెల 17వ తేదీన గాంధీ ఐడియాలోజీ సెంటర్‌ను కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పాల్గొని భవన నిర్మాణాలకు భూమి పూజ చేయనున్నారు.

## ఉదయనిధి స్టాలిన్‌పై చర్యలు తీసుకోవాలి



స్టాలిన్‌పై చర్యలు తీసుకోవాలని నిరసన చేపడుతున్న బిజెపి శ్రేణులు

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి స్టాలిన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం అసెంబ్లీ పరిది లోని బాట చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు శ్యామ్ సుందర్‌గౌడ్ మాట్లాడుతూ సనాతన ధర్మం అంటే శాశ్వతమైనది అది ప్రాచీనమైనది, నిత్య నూతనమైనది, హిందు అంటే మతం కాదు అది మా జీవన విధానం, మా జీవన విధానం సనాతన ధర్మంతో ముడిపడి ఉందన్నారు. ఉదయనిధి స్టాలిన్ మీరు సనాతన ధర్మాన్ని అంతం చేయాలంటే ముందు నువ్వు సనాతనంతో సంబంధం ఉన్న నీ పేరును, మీ తల్లి పేరును మార్చుకుని మీ రాష్ట్ర రాజముద్ర నుండి ఆలయం గోపురాన్ని తొలగించాలి అది చేసినప్పుడు సనాతనం గురించి మాట్లాడు, నీ ఓట్ల రాజకీయం కోసం మూర్ఖపు మాటలు మాట్లాడితే ఈ దేశ ప్రజలు మిమ్మల్ని క్షమించరు. మా సహనాన్ని చేతకాని తనంగా అనుకుంటే మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## ఉప్పల్ నియోజక వర్గ పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రతినిధులు

నాచారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజక వర్గ పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షులుగా మల్లాపూర్ డివిజన్‌కు చెందిన ఎస్.తిమోతి నియమితులయ్యారు. 10 డివిజన్లలో ఉన్న ప్రసిడెంట్లు సెక్రటరీలు, సేవకుల సమక్షంలో ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల కమిటీ ప్రతినిధులుగా బిషప్ గుడి పల్లి రాజు, దొడ్ల విల్సన్, గోనే ఫిలిప్, జెరూషాలేం మత్తయ్య వ్యవహరించారు. అదేవిదంగా నియోజక వర్గ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శిగా జి.ప్రభాకర్, కోశాది కారిగా సామ్యూల్ రంగారావు తధితరులు ఎన్నికల్లో విజయం సాధించారు. క్రిష్టియన్స్ సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా తాము ముందుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రతినిధులు నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సత్కరించారు.

## ఎస్సీ వర్గీకరణకు సిపిఐ సంపూర్ణ మద్దతు

కాంపల్లి శ్రీనివాస్



అడ్డగుట్టలో ఎమ్మార్పీఎస్ దీక్షకు మద్దతు తెలుపుతున్న సిపిఐ నేతలు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని సికింద్రాబాద్ సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ నిరసన సభకు సిపిఐ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేత దప్పు మల్లికార్జున్ మాదిగ, సిపిఐ నేత కాంపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడుతామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తైనప్పటికి ఎస్సీ వర్గీకరణపై బిజెపి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దప్పు మల్లికార్జున్ మాదిగ, కొమురెల్లి బాబు, పాకాల యాదగిరి, లతీఫ్, రషీద్, ఖాసీమ్, ఎమ్మార్పీఎస్ నేతలు వేణుగోపాల్ మాదిగ, సోమయ్య మాదిగ, జంగిలి జగన్, ఉపేందర్ మాదిగ, సురేశ్ మాదిగ, గౌరయ్య మాదిగ పాల్గొన్నారు.



బంజారాహిల్స్ డివిజన్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మేయర్ గద్వాల విజయలక్ష్మీ షాదీముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు

## చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష



గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష చేస్తున్న టీటీడీపీ నాయకులు

బేగంపేట సెప్టెంబరు 12,ప్రభాతవార్త : సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మంగళవారం తెలంగాణా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మౌనదీక్షను చేపట్టారు. టీటీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు శ్రీపతి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ మౌన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, సనత్‌నగర్ మాజీ శాసన సభ్యురాలు కాట్రగడ్డ ప్రసూన, క్రమశిక్షణా విభాగం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు. జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు సామ భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఐలయ్య యాదవ్, ఆరిఫ్, పార్లమెంట్ అధ్యక్షులు పిన్నమ్మనేని సాయిబాబా, గోపాల్‌రెడ్డి, టీటీడీపీ అధికార ప్రతినిధి ముప్పిడి గోపాల్, ఆనంద్, శేఖర్‌రెడ్డి, సికింద్రాబాద్ ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్, ఖైరతాబాద్ ఇంచార్జి శ్రీనివాస్‌నాయుడు, జూబ్లీహిల్స్ ఇంచార్జి జీవీజీ నాయుడు, రామేశ్వరరావు, ఎం.రాజు, బోనాల శ్రీనివాస్‌గౌడ్, మురారిగౌడ్, తిరుపతినాయుడు, మహేందర్, సందీప్, కానూరి జయశ్రీ, అనిల్ తదితరులు పాల్గొని మౌన దీక్ష నిర్వహించారు.

## స్కిల్ శక్తి మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడుతుంది

ఎంసీఎఫ్ ఛైర్మన్, టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్యారెడ్డి



ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో స్కిల్ శక్తి మహిళలతో ఎంసీఎఫ్ ఛైర్మన్,టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్యారెడ్డి

బేగంపేట సెప్టెంబరు 12,ప్రభాతవార్త : స్కిల్ శక్తి నిరుపేద, పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళల జీవితాల్లో మార్పులు తెచ్చి వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంసీఎఫ్ ఛైర్మన్, టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మర్రి ఆదిత్యారెడ్డి అన్నారు. మంగళవారం బేగంపేట డివిజన్ ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో స్కిల్‌శక్తి కార్యక్రమంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి మహిళల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఈ సందర్భంగా వారంతా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా మర్రి ఆదిత్యారెడ్డి మాట్లాడుతూ నిరుపేద, పేద, మధ్య తరగతి ఆడబిడ్డల ఆదాయం పెరగాలి. వారి జీవితాలు మారాలి అనే లక్ష్యంతోనే స్కిల్ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్,విఠల్,శైలేష్, నజీర్(అడ్డూ), కృష్ణాయాదవ్, షేక్ యాకూబ్, ఐలాస్. సిద్దిఖ్‌ఖాన్, మహ్మద్ నసీర్ మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు, పెన్షనర్లకు ట్రజరీ ద్వారా జీతాలు ఇవ్వాలి

తెలంగాణ గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్



ప్రసంగిస్తున్న తెలంగాణ గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు, పెన్షనర్లకు 010 పద్దతి కింద ట్రజరీ ద్వారా జీతాలు పెన్షన్‌లను ఇవ్వాలని తెలంగాణ గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన తెలంగాణ గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పన్షనర్ల సమస్యలను పరిష్కరించి అన్ని విధాలుగా అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు సకాలంలో రావడం లేదని, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు 010 పద్దు ద్వారా రాష్ట్ర ట్రజరీ ఖజానా నుంచే జీతాలు, పెన్షనర్లకు ఫించన్లు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం సలహాదారు తుమ్మ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సోమ శివయనయ, కోశాధికారి దాచేపల్లి బుచ్చయనయ, జోగిపల్లి రామచంద్రయ్య, ఎం.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక రంగంలో రారాజు వంశీ రామరాజు

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: సమాజసేవ, సాంస్కృతిక సేవలకు రెండు కళ్ళుగా చేసుకుని చల్లని చేతులతో ఎందరి జీవితాలకు చేయూనిస్తూ చరిత్రను ఆవిష్కరించిన మహోన్నత ప్రతిభాశీలి వంశీ రామరాజు అని పలువురు వక్తలు కీర్తించారు. వేగేశ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంశీ సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు–డాక్టర్ తెన్నేటి సుదాదేవి లకు 'ఆదర్శ దంపతులు–జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానోత్సవ సభ మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుంకరపల్లి శైలజ, సభ్యులు శివశంకరి గీతాంజలి, సుధామయి, సుజారమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖచలనచిత్ర దర్శకులు రేలంగి నర్సింహారావు, శతాధిక చిత్ర నిర్మాత రామసత్యనారాయణ, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు, ప్రపంచ సాహిత్యవేదిక అధినేత తోటకూర ప్రసాద్, మురళీ యెన్నం, కొండబోలు రవి, రాంకీ, జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు చెన్నారావు తదితరులు పాల్గొన్నారు. 365 రోజుల పాటు 'ఘంటసాల స్వరరాగ మహా యాగం' నిర్వహించిన పలు దేశాల గాయనీ గాయకులను ఒకేవేదికపైకి చేర్చి తన కళాతృష్ణను తీర్చుకుని 'ఘంటసాల సేవక్'గా నిలిచారన్నారు. అలుపెరగని బాటసారి, నిరంతర శ్రామికుడిగా, తనదైన ముద్రతో ఎందరో కళాకారుకు స్ఫూర్తినిచ్చిన శిరోమణి వంశీరామరాజు ధన్యజీవి అని అన్నారు.

## అమ్మవారి ఆలయంలో కార్పొరేటర్ పూజలు

బేగంపేట సెప్టెంబరు 12,ప్రభాతవార్త : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధి భవానీ నగర్ లోని శ్రీదుర్గా భవానీ అమ్మ వారి ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి వీరేశం శర్మ పర్యవేక్షణలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహారాధన, 108 కలశాలతో అమ్మ వారికి అష్టోత్తర కలశాభిషేకం ,సహస్ర పుష్పార్చన, దేవీ హోమం, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓల్డ్‌బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి పూజలు నిర్వహించారు. అన్నదాన సంతర్పణ జరిగింది.

## అభ్యుదయ కవి చంద్రమోహన్ గౌడ్‌కు సత్కారం



జ్ఞాపికను అందుకుంటున్న చంద్రమోహన్ గౌడ్

చాంద్రాయణగుట్ట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాటం 75వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో అభ్యుదయ కవి చంద్రమోహన్ గౌడ్‌కు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ కె.నారాయణ, రావి ప్రతిభ చేతుల మీదుగా గ్యాపికను అందుకున్నారు. సోమవారం బంజారాహిల్స్‌లోని రావి నారాయణ రెడ్డి ఆడిటోరియంలో జరిగిన కవి సమ్మేళనంలో గీతం శీర్షిక మణిపూర్ మంటలు పాట పాడి వినిపించిన ఈ సందర్భంగా చంద్రమోహన్ గౌడ్‌ను అభినందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అదృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : అనుమానస్పద స్థితిలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కనిపించకుండా పోయిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వసంత నగర్ ఫ్లాట్ నెంబర్ 406 ఆకునూరి శ్రీధర్ (33) అతని భార్య ఆకునూరి శిరీష నివసిస్తున్నారు. గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగ విధులు నిర్వహిస్తున్న ఆకునూరి శ్రీధర్ ఈ నెల 10వ తేదీ ఉదయం ఐదున్నర గంటలకు వసంతనగర్‌లోని తన ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. సాయంత్రం వరకు శ్రీధర్ తిరిగి రాకపోవడంతో అతని భార్య ఆకునూరి శిరీష ఆదివారం సాయంత్రం కెపిహెచ్‌బి కాలనీ పోలీసులను ఆశ్రయించి తన భర్త కనిపించలేదని ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆకునూరి శ్రీధర్ ఆచూకీ కోసం తన సెల్‌ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ గురువులను గౌరవించాలి

బేగంపేట సెప్టెంబరు 12,ప్రభాతవార్త : విద్యార్థులకు బంగారు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని టీపీసీసీ సభ్యులు, ఎంసీఆర్ఎఫ్ ఛైర్మన్, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మర్రి ఆదిత్యారెడ్డి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడంతో పాటు వారికి లంచ్ బాక్సులను అందజేసారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైందని, వారు ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో కీలకంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌళిక వసతులను ఆయన పరిశీలించారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత దక్కుతుందని పేర్కొన్నారు. విద్యార్థులను ఆప్యాయంగా పలుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్, కాంగ్రెస్ నాయకులు శైలేష్, నజీర్(అడ్డూ), ఎన్, విఠల్ శివలాల్, కృష్ణాయాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేతన సవరణ కమిటీ వేయాలి

తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్

చిక్కడపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వెంటనే వేతన సవరణ కమిటీని నియమించాలని తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మంగళవారం అశోక్‌నగర్‌లోని నగర కేంద్ర గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాజుల నర్సయ్య, ఈ.నవనీతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎం.డి. రఫియుద్దీన్, కోశాధికారి ఇ.శ్రావణ్‌కుమార్, గ్రేటర్ అధ్యక్షుడు హెచ్.రాములు, కార్యదర్శి జి.లక్ష్మినారాయణ, ఆంజనేయులు తెలంగాణ గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ పాల్గొన్నారు. సమావేశం పలు డిమాండ్లను ఆమోదించింది. ప్రతి నెల పెన్షనర్లకు, కుటుంబ పెన్షనర్లకు మొదటి తేదీన పెన్షన్ ఇవ్వాలనని, అదే విధంగా పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలని, గ్రంథాలయ సంస్థ పెన్షనర్లకు 010 పద్దు కింద ట్రజరీ ద్వారా చెల్లించాలనని, కమ్యుటేషన్ పెన్షనర్లకు కాలపరిమితి 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు కుదించాలని, పెన్షనర్లకు బకాయిపడ్డ వైద్య బిల్లులు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలోని వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, మార్కెటింగ్, గ్రంథాలయ తదితర శాఖల్లో పెన్షనర్లకు తక్షణమే హెల్త్‌కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల సాధన కోసం సిఎం కెసిఆర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్ళడం జరిగిందని, కాని ఇంతవరకు పరిష్కారం జరగలేదని సమావేశం అభిప్రాయపడింది. వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని సమావేశం కోరింది.

## పేదలకు నాణ్యమైన వైద్యంను అందించేందుకు కృషి

**కార్పోరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**



గంధంగూడలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పేదలకు మందులు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యంను అందించేందుకు బీజేపీ తరపున శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని మైలార్‌దేవులపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధి లోని గంధంగూడలో తోకల "ఆయుష్మాన్ రాజేంద్రనగర్–ఆరోగ్య రథం" పేరుతో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో నిరుపేదలు పాల్గొని తమ వ్యాధులను వైద్య నిపుణులతో పరీక్షలు చేయించుకొని, ఉచితంగానే మందులు తీసుకున్నారు. కళ్లు, దంతాలు, బి.పి, షుగర్, థైరాయిడ్, విష జ్వరాలు ఇలా అన్ని రకాల వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని పేదలకు వైద్యం అందించారు. వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రజలను గుర్తించి వారికి మెరుగైన వైద్యంను అందించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య రథం సేవలను పేద బస్తీలన్నింటిలో నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఆదాయార్జనతో పాటు ఆరోగ్యార్జనపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తోకల సూచించారు. బీజేపీ సీనియర్ నేతలు మల్లారెడ్డి, మహాలింగం గౌడ్, మహేష్ యాదవ్, నరేష్, గోపి, శ్రీనివాస్, శివలీల, నవీన్ రెడ్డి, శివగౌడ్, శేఖర్, శ్రీశైలం, నర్సింగ్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, సూర్య, విష్ణువర్ధన్, అభిలాష్‌రెడ్డి పాల్గొన్నారు

## క్రిష్ణాష్టమి వేడుకల్లో కేంద్ర మాజీ మంత్రి సర్వే

కంటోన్మెంట్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: శ్రీ క్రిష్ట జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని సోమవారం రాత్రి సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లో నిర్వహించిన వేడు కలకు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**IN THE COURT HON'BLE I ADDL. DISTRICT JUDGE, SURYAPET DISTRICT, AT: SURYAPET**
**A.S. No. 27 of 2023**

Between:
**Ananthula Malleshwari** ...Appellant
And
**Bathula Swetha, & others** ....Respondents

To,
**1) Kondapally Upender Reddy, (R9)** S/o. Srinivasa Reddy, Aged about 54 years, Occ: Agriculture, R/o. H. No. 11-10-93/2, Vijayapuri Colony, Kothapet, Hyderabad
**2) Nookala Narender Reddy, (R10)** S/o. Pichi Reddy, Aged about 44 years, Occ: Service, R/o. H. No. 11-10-93/2, Vijayapuri Colony, Kothapet, Hyderabad

Please take notice that the above named Appellant has filed the above Appeal suit with AS No. 27 of 2023 as per the orders of the Hon'ble Court, issuing this notice by informing the date of hearing and the matter is posted on **20-09-2023** for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourself to attend the above said Hon'ble Court on 20-09-2023 at 10-30 a.m. by person or through advocate, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)
**M/s. GOLI VIPLAV REDDY ADVOCATE**
Plot No: 247, Phase-II, F.C.I. Colony, Vanasthalipuram, Hyderabad - 70, **9848283777.**
**Counsel for the Appellant**

**IN THE COURT HON'BLE I ADDL. DISTRICT JUDGE, SURYAPET DISTRICT, AT: SURYAPET**
**I.A. No. 117 of 2023**
**IN**
**A.S. No. 27 of 2023**

Between:
**Ananthula Malleshwari,** ...Petitioners/Appellant
And
**Bathula Swetha, & others** ...Respondents/Respondents

To,
**1) Kondapally Upender Reddy, (R9)** S/o. Srinivasa Reddy, Aged about 54 years, Occ: Agriculture, R/o. H. No. 11-10-93/2, Vijayapuri Colony, Kothapet, Hyderabad
**2) Nookala Narender Reddy, (R10)** S/o. Pichi Reddy, Aged about 44 years, Occ: Service, R/o. H.No.11-10-93/2, Vijayapuri Colony, Kothapet, Hyderabad

Please take notice that the above named Appellant has filed the above Appeal suit with AS No. 27 of 2023 as per the orders of the Hon'ble Court, issuing this notice by informing the date of hearing and the matter is posted on **20-09-2023** for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourself to attend the above said Hon'ble Court on 20-09-2023 at 10-30 a.m. by person or through advocate, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)
**M/s. GOLI VIPLAV REDDY ADVOCATE**
Plot No: 247, Phase-II, F.C.I. Colony, Vanasthalipuram, Hyderabad - 70, **9848283777.**
**Counsel for the Appellant**

## దివ్యాంగ పిల్లలకు విద్యా బోధన చేయడం గొప్ప విషయం

**రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న వినోద్ కుమార్

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక పద్దతుల్లో విద్యాబోధన చేయడం గొప్ప విషయమని, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ (ఐఈఆర్‌పి) పాత్ర అమోఘం అని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో జరిగిన ఐఈఆర్‌పీల రాష్ట్ర సదస్సులో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిమాంద్యం, మానసికంగానూ, అంగ వైకల్యంగానూ బాధపడుతున్న పిల్లలకు, కళ్ళు కనిపించని, చెవులు వినిపించని పిల్లలకు ప్రత్యేక పద్దతుల్లో విద్యాబోధన చేస్తున్న ఐఈఆర్‌పీల సేవలు సమాజంలో ప్రతి ఒక్కరిని కదిలిస్తాయని తెలిపారు. ఈ విషయంలో ఎంతో ఓపికతో విద్యాబోధన చేస్తున్న ఐఈఆర్‌పీల ఉద్యోగ సర్వీస్‌ను క్రమబద్ధీకరణ చేసే విషయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని వినోద్ కుమార్ హామి ఇచ్చారు. మనస్సు ఉన్న మారాజు, ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారం కోసం నిరంతరం తపించే గొప్ప వ్యక్తి సిఎం కెసిఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ నాటి, నేటి పరిస్థితులను వినోద్‌కుమార్ సోదాహా రణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, నాయకులు చెన్న కేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, ఇన్నారెడ్డి, ఐఈఆర్‌పీ రాష్ట్ర అధ్యక్షులు సిల్వేరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం ముందంజలో ఉంది

తిరుమలగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య మహిళా సెంటర్ ప్రారంభ కార్యక్రమాన్ని మాజీ బోర్డు సభ్యులు పార్యసాని భాగ్యశ్రీ శ్యామ్ కుమార్‌ల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితలు పాల్గొని ఆరోగ్య మహిళా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, డి.ఎం.హెచ్.ఓ.డాక్టర్ వెంకటీ, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ప్యారసాని గౌరి శంకర్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు నివేదిత, మాజీ బోర్డు సభ్యులు నళిని కిరణ్, పాండు యాదవ్, లోకనాథ్, 7వ వార్డు బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, ఉమేశ్, దుర్గాప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలు శకుంతల, ఉపాధ్యక్షురాలు అనురాధ రెడ్డి, సీనియర్ నాయకులు రాజా రెడ్డి, చిన్నా, సురేశ్, వేణుగోపాల్, నందు, సాయికుమార్, రాజేశ్, పాండు, పెరుమాల్, సువర్ణ, సంపక్క, సంధ్య, పోత సునీత, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
కాప్రా సర్కిల్-1
GHMC

నిట్ సం: GHMC/KC/E/1/22/2023-24 తేది: 12.09.2023

పనిపేరు: సివిల్ పనులు-8. అంచనా మొత్తం (రూ.లక్షలలో): రూ.50.05. ప్రారంభ తేదీ మరియు సమయం: 13.09.2023 మ.03.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 16.09.2023 మ.03.00గం. అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నంబర్ : శ్రీ వి.హరిలాల్ EE, కాప్రా సర్కిల్-1, GHMC, సెల్ సం.9989930377. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

DIPR.No.6519-PP/CL/Advt/1/2023-24 తేది: 12.09.2023 సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-1, GHMC

**MISSING/LOSS OF ORIGINAL DOCUMENT**

I, **Manchala Praveen Kumar** S/o. M. Yadagiri, R H.No.5-28, Prashanthnagar, Shamshabad, Ranga Reddy District, do hereby state that, on 12-06-2020 at about 3 PM, while I was traveling on a bike towards Shamshabad, I lost the original Registered sale deed document bearing No. 5562/2015 in respect of H.No. 5-28, Prashanth nagar (Yerukalagadda), Shamshabad Village and Mandal, Ranga Reddy District, which is stands in the name of my sister namely Late Manchala Vanitha Vani, if any person/s, found the same, contact me, and will be suitably rewarded.

**Manchala Praveen Kumar**
**Cell : 89789 19383**

**IN THE COURT OF THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st FLOOR, TRIVENI COMPLEX ABIDS AT HYDERABAD**
**O. A. No. 451 of 2023**

**Between:**
**CANARA BANK**
(Erstwhile SYNDICATE BANK), M.G. Road Branch, Secunderabad. ....**APPLICANT**
**AND**
**M/s. HKI SOLUTION INDIA PVT. LTD. & Another** ....**DEFENDANTS**

**SUMMONS**

**To,**
**2. SRI. UJALA KUMAR,**
S/o Late Tribeni Prasad, age about 48 years, R/o Flat No. S4, Plot No. 186, Prashanti Plaza, Srinivas Nagar colony, Kapra, ECIL, Hyderabad-500062, Ph. No. 9849481959.
...**(DEFENDANT NO.2)**

Take Notice that the Applicant has filed the above O.A. for recovery of money of **Rs.41,12,886.25 ps. (Rupees Forty One Lakhs Twelve Thousand Eight Hundred Eighty Six and paisa Twenty Five only)** along with cost and subsequent interest against you. The summons/notices sent to you have been returned un-served now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Tribunal on 13-10-2023 at 10.30 A.M. either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.A. will be decided as per law in your absence.

**"BY ORDER OF THE TRIBUNAL"**
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-II**
**1st FLOOR, TRIVENI COMPELX, ABIDS, HYDERABAD.**

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT : L.B. NAGAR**
**O.S. NO. 397 OF 2023**

BETWEEN:
**BURSU NARSIMHA RAO And others** ...**PLAINTIFFS**
A N D
**THE TAHSILDAR, Saroornagar Mandal, and another** ..**DEFENDANTS**

To
**D-2 ALL CONCERNED**

The Plaintiffs had filed the above suit for Declaration to declare them as the only legal heirs of Late Smt. Bursu Padma, W/o Narsimha Rao in respect of (1) Suit Schedule-A Property i.e., Plot No.67, admeasuring 202 sq.yds or 168.89 sq.mts in Sy.Nos.358 & 359, situated at Pasumamula, Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.66, South: Plot No.68, East: Plot No.54 and West: 30 Feet Wide Road, (2) Suit Schedule-B Property i.e., Plot No.52 South Part, admeasuring 150 sq.yds or 125.4 sq.mts, in Sy.No. 63, situated at Block No.5, New Maruthinagar Colony, Kothapet, Uppal Mandal, Medchal-Malkajgiri District and bounded on North: Plot No.52 Northern Part, South: Plot No.51, East: 30 Feet Wide Road, West: Plot No.45, (3) Suit Schedule-C Property i.e., Plot No.333, admeasuring 200 sq.yds or 167.23 sq.mts in Sy.No.48, situated at Kuntloor Village, Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.332, South: Plot No.334, East: 30 Feet Wide Road and West: Plot No.344, (4) Suit Schedule-D Property i.e., Plot No.25 & 26, admeasuring 469 sq.yds in Sy.No.150/RU, 151/RU and 150/RU, situated at Pokuru Village, Valletyvaripalem Mandal, Prakasham District and bounded on North: Plot No.27, South: 20 Feet Wide Road, East: Plot Nos.23 & 24, West: 20 Feet Wide Road, (5) Suit Schedule-E Property i.e., Plot Nos.32 & 33, admeasuring 378.8 sq.yds in Sy.No.150/RU, 151/RU and 150/RU, situated at Pokuru Village, Valletyvaripalem Mandal, Prakasham District and bounded on North: Plot No.31, South: Plot No.34, East: 20 Feet Wide Road, West: Plot Nos.36 & 37. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to **18.09.2023 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
**Sd/- M/S. B. MADHANNA**
**S. SRINIVAS NAIK**
**Advocates**
B.N. Reddy, Ranga Reddy District.

# అకస్మాత్తుగా కృంగిన రోడ్డు... నడిరోడ్డులో భారీ గుంత



రోడ్డు కృంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**హయత్‌నగర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** హయత్‌నగర్ పాత జాతీయ రహదారిలో తొర్రూర్ వెళ్లే మార్గంలో సోమవారం రాత్రి అకస్మాత్తుగా రోడ్డు కృంగిపోయి భారీ గుంత ఏర్పడింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గతంలో నిర్మించిన ట్రంక్‌లైన్ శిథిలావస్థకుచేరడంతో ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకల ఒత్తిడి కారణంగా రోడ్డు కృంగినట్లుగా భావిస్తున్నారు. రోడ్డు కృంగిన ప్రాంతాన్ని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జీహెచ్ఎంసీ జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సందర్శించారు. రోడ్డు కృంగినప్రాంతంలో వాటర్ పైప్ లైన్లు ధ్వంసమయ్యాయని, జలమండలి అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని మరమ్మతులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రోడ్డు కృంగిన ప్రాంతంలో ఛాంబర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులను పూర్తిచేయాలన్నారు.

**నిర్వహణ లోపాల కారణంగానే...** ట్రంక్‌లైన్లు, వాటర్‌లైన్ల నిర్వహణ లోపాల కారణంగానే రోడ్లు కృంగిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే రాంచందర్‌రావు, బీజేపీ రంగారెడ్డి అర్బన్‌జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ పాత రోడ్డులో రోడ్డు కృంగిన ప్రాంతాన్ని వారు మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పద్మావతి కాలనీలో మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు పొంగుతోందని ఫిర్యాదులు చేయగా జీహెచ్ఎంసీ సిబ్బంది నామమాత్రంగా శుభ్రం చేసి వదిలేశారన్నారు. నగరంలో నాణ్యత లేని డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల కారణంగా ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందన్నారు. మ్యాన్‌హోల్ ఎక్కడ ఉందో గుర్తించే పరిస్థితి కూడా జలమండలి సిబ్బందికి లేదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, సంఘీ అశోక్, గోవిందాచారి పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలేవి : రంగ నరసింహగుప్తా

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడంలేదని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా ప్రశ్నించారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో కమర్షియల్ భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని గత ఏడాది నవంబర్లో గత నెల 21వ తేదీన పలుమార్లు టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని ఎల్బీనగర్ జోనల్‌కమిషనర్ పంకజకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అక్రమనిర్మాణాలకు టౌన్‌ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతుండడంవల్లే అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కమర్షియల్ అక్రమ భవన నిర్మాణాల వల్ల భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. సరూర్‌నగర్ సర్కిల్‌పరిధిలోని టౌన్‌ప్లానింగ్ అధికారులు సిబ్బంది చేతివాటానికి అలవాటుపడి అక్రమనిర్మాణదారులతో కుమ్మక్కై చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఏసీబీ దాడులలో పట్టుబడిన టౌన్‌ప్లానింగ్ అధికారులు నేడు విధులు నిర్వహిస్తూ తమ వక్రబుద్ధిని మార్చుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అక్రమ భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు.

## మిర్చి రైతులకు ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలి



సమావేశాన్ని నిర్వహిస్తున్న ఛైర్‌పర్సన్ అనితానాయక్, దామోదర్ తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాలమేరకు వ్యవసాయ మార్కెట్‌లో ఆన్‌లైన్‌చెల్లింపులు చేయాలని నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అనితానాయక్ పేర్కొన్నారు. మలక్‌పేట మార్కెట్‌లో మిర్చి వ్యాపారస్తులతో ఛైర్‌పర్సన్ అనితానాయక్, ఎస్‌జిఎస్ దామోదర్‌లు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటినుండి ప్రభుత్వ ఆదేశాలమేరకు మిర్చి రైతులకు ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు చేయాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌చెల్లింపులు చేస్తే రైతులకు ఇబ్బందులు ఎదురతాయని వ్యాపారస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు దడువై రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, ఉపాధ్యక్షులు కట్టా మల్లేశం, అశోక్, వెంకటరాంరెడ్డి, వాసు, కుమార్, రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు నరేష్, ఎజాస్, సల్మాన్ ఖాన్, మాణిక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లకు జీతాలు పంపిణీ : బండారి లక్ష్మారెడ్డి



ఆయాలకు టీచర్లకు జీతాలు పంపిణీ చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ఇబ్బందుల్లో ఉన్న వారికి అండగా నిలుస్తానని ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హెచ్‌బికాలనీ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న గణితశాస్త్రం ఉపాధ్యాయులు లక్ష్మి, ఆయమ్మ రత్నమ్మలకు జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించి తన ట్రస్టు ద్వారా వారికి జీతాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు మెరుగైనవసతులు కల్పించడంతోపాటు జీతాల కొరతలేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి : సురేందర్‌రెడ్డి



నిరసన చేస్తున్న సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని వెంటనే క్షమాపణ చెప్పాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిలు డిమాండ్ చేసారు. హిందువుల మనోభావాలను కించేపరిచే విధంగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి దిల్‌సుక్‌నగర్ హనుమాన్ మందిర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం సనాతన సాంప్రదాయాలవైపు చూస్తుంటే ఓటు బ్యాంకు కోసం ఉదయనిధి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుటచేటని హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సండడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కొప్పుల దినేష్, యాదగిరి సురేందర్, నవీన్‌రెడ్డి, కొంగర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటికి సహకారం : లక్ష్మారెడ్డి



బండారి లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నేతలు

**ఉప్పల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్, అధ్యక్షుడు కుడుముల ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రజలు ఆనందోత్సవాలతో పండుగ చేసుకోవాలని సూచించారు. ఉత్సవాలు విజయవంతమయ్యేందుకు తగు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు అన్య బాలకృష్ణ, బాషపల్లి నిరంజన్‌చారి, కొండ్ర హనుమంతు, టంటం వీరేష్, జెట్ట కిషోర్, కడిగే శేఖర్, ఎమాండ్ల రాంరెడ్డి, పంగ మహేందర్‌రెడ్డి, పి.రమేష్, బి.రాము, మనోహర్‌రెడ్డి, బాబు, నాగేశ్వర్‌రావు, రావుల నవీన్‌గౌడ్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం : కార్పొరేటర్లు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ తదితరులు

**మల్కాజిగిరి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ వసంతపురి కాలనీలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ యుజిడి, సీసీ రోడ్డు పనులను 20 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలు తనపై పెట్టకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కోసం నిరతంరం పాటుపడతానన్నారు. అంతేకాకుండా డివిజన్‌లోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వాటర్ వర్స్ మేనేజర్ వేణుగోపాల్‌నాయుడు వర్క్ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, నవీన్‌యాదవ్, సత్యనారాయణ, సంపత్‌రావు, శంకర్‌రావు, బాబు, నాగేష్, బ్రమ్మయ్య, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలో...** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని న్యూ వెంకటేశ్వర్‌నగర్‌లో 30 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ దివ్యజ్యోతి, సీనియర్ నాయకులు, మేకల రాముయాదవ్, ఇన్‌స్పెక్టర్ నరేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నోటరైజ్డ్ డాక్యుమెంట్ ఉన్నవారు రిజిస్టార్ కాని భూములకు దరఖాస్తు చేసుకోవాలి

**మలక్‌పేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** రిజిస్టర్ కానీ భూములకు సంబంధించి నోటరైజ్డ్ డాక్యుమెంట్ ఉన్నవారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సైదాబాద్ మండల తహశీల్దార్ జయశ్రీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జీవోఎం ఎస్ 84 ప్రకారం దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. నోటరైజ్డ్ డాక్యుమెంట్‌తో పాటు కరెంట్ బిల్లు, నల్లా బిల్లు, ఆధార్ కార్డు సంబంధింత డాక్యుమెంట్‌తో మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీ సేవ రశీదుతోపాటు ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్ జత చేసి దరఖాస్తును తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## దేవాలయం నిర్మాణానికి నగదు వితరణ

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావం పెరగాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేజ్ 2లో శ్రీనల్లపోచమ్మ దేవాలయ నిర్మాణానికి ఉపేందర్‌రెడ్డి రూ. 25 వేల విరాళాన్ని ఆర్కేపురంలోని తన నివాసంలో మంగళవారం దేవాలయం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, హరి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాగశేషు

**కుషాయిగూడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కాప్రా డివిజన్ నూతన అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల విజయం కోసం కృషి చేసిన నాగశేషు సేవలను గుర్తించి అధిష్ఠానం కాప్రా డివిజన్ అధ్యక్షునిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేసింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో కట్టబెట్టిన పదవికి సముచిత న్యాయం చేస్తానని పేర్కొన్నారు. పదవిని కట్టబెట్టిన నాయకులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## సైదాబాద్ డివిజన్‌లో అవసరమైన యుజిడి ఆధునీకీకరణ: కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లో అవసరమైన యుజిడి ఆధునికీకరణకు చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని ఎరుకలబస్తీలో యుజిడి పనులను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో వేసిన యుజిడి లైన్లు నేటిఅవసరాలను తీర్చలేకపోతున్నందున అవసరమైన చోట నూతనంగా యుజిడి నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అనేది పార్టీ నిర్ణయిస్తుంది: చీకోటి



పూజలు నిర్వహిస్తున్న చీకోటి ప్రవీణ్ కుమార్

**సైదాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** నవభారత నిర్మాణకర్త ప్రధాని నరేంద్ర మోడి స్ఫూర్తితోనే తాను బిజెపి పార్టీలో చేరుతున్నాని చీకోటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన భారీ ర్యాలీగా బిజెపిలో చేరడానికి రాష్ట్ర కార్యాలయానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినయ్యే బిజెపిలో చేరుతున్నానని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే బిజెపిలో చేరుతున్నానని అన్నారు. తనవ్యాపారానికి, రాజకీయాలకు సంబంధం లేదని, కేవలం ప్రజా సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వస్తున్నానని అన్నారు. బిజెపి అనేది క్రమశిక్షణ, చిత్తశుద్ధి కలిగిన పార్టీ అని, పార్టీ పెద్దల ఆదేశాల ప్రకారం తాను పనిచేస్తానని అన్నారు. ఎని న్నికల్లో పోటీ చేయాలా వద్దా అనేది పార్టీ ఆదేశం ప్రకారం ఉంటుందన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎవరు ప్రవర్తించినా ఊరుకునేది లేదన్నారు. ఇండియా పేరును భారత్‌గా మార్చాలనే ప్రతిపాదనను ఆయన సమర్థించారు. గజ్వేల్‌కు తాను వెళ్లినందుకే బోనాల సమయంలో తనపై అక్రమ కేసు పెట్టడం జరిగిందని ఆయన ఆరోపించారు. హిందుత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలని, గోవులను రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సమగ్ర ఆరోగ్య సేవలు : బేతి



ఆరోగ్య మహిళ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ గీత

**ఉప్పల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ బీరప్పగడ్డ, చిలుకానగర్ బస్తీ దవాఖానాలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమగ్ర మహిళ ఆరోగ్య పథకం కింద స్కీనింగ్ వైద్య పరీక్షలతోపాటు, వ్యాధి నిర్ధారణ, మందుల పంపిణీ తదితర సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలకందించే 8 రకాల సేవలు అందిస్తారని తెలిపారు. దయాగ్నస్టిక్, కాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర ఇన్ఫెక్షన్లు, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యల నిర్వహణ, మోనోపాజ్, లైంగిక వ్యాధులు, శరీర బరువు, సర్వీసు ప్యాకేజీలు తదితర సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటి వైద్యాధికారి నారాయణరావు, వైద్యాధికారి డా.సౌందర్యలత, నేహా, సూపర్‌వైజర్ బోగ ప్రకాష్, బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు, సంతోష్‌రెడ్డి, కె.జగన్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో జరిగే విజయ భేరి సభకు భారీ జన సమీకరణ : నోముల ప్రకాష్‌గౌడ్



పాదయాత్ర నిర్వహిస్తున్న నోముల ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ శ్రేణులు

**తార్నాక, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** తుక్కుగూడలో జరుగనున్న విజయభేరి సభకు సికింద్రాబాద్ నియోజకవర్గంనుంచి భారీ జనసమీకరణ చేయబోతున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోముల ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ విజయ భేరి సభ సన్నాహక కార్యమంలో భాగంగా మంగళవారం మాణికేశ్వరీనగర్ బస్తీలో నోముల ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలోని 5 డివిజన్లలో పాదయాత్ర నిర్వహిస్తూ జన సమీకరణకోసం ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను విస్మరించిందని 9 సంవత్సరాలల్లో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలన్నారు. తాము జనసమీకరణే లక్ష్యంగా సభను విజయవంతం చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నేతికార్ సురేష్ లాల్, రామ్‌లాల్, గణేష్ ముదిరాజ్, లాజరస్, లింగయ్య, జగ్గు, ఏసీ.నర్సింహ్మా, బోదాసు నర్సింహ్మా, సుద, శ్రీనివాలు, ప్రవీణ్‌లాల్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో కాంగ్రెస్ నేతల ప్రచారం



గడప, గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**రామంతాపూర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప, గడప కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామంతాపూర్ నెహ్రూనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌పై ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపేలక్ష్యంగా పనిచేస్తామన్నారు. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి తౌఫిక్, సుర్వి మురళీ, ఆకారపు అరుణ్, వల్లపు శ్రీకాంత్, సతీష్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాబురావు, యోగి విశాల్, సురేష్, జంగయ్య, సత్యనారాయణ, సుధాకర్, అలీమ్, అరుణ్‌సాయి, శంకర్, సాయిలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టండి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నియోజకవర్గ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో ప్రతిపక్షాలు చేసే విమర్శలను, అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు రాష్ట్ర విద్యాశాఖమంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ ఎస్‌వైఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కుల, మత, ప్రాంతాలకతీతంగా అభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసంక్షేమానికి కృషి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యంగా సోషల్ మీడియా వారు ప్రతిపక్షాల కుయుక్తులను తిప్పికొట్టాలని ఆమె సూచించారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా ఇక్కడి ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తున్న సిఎంకు మనమంతా అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీధర్, మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్ ముదావత్ దుర్గదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, నియోజకవర్గ నాయకులు అరవింద్‌శర్మ, బేర బాలకిషన్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, మీర్‌పేట్, బడంగ్‌పేట్, అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, రామిడి రాంరెడ్డిలతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు గాలికి వదిలేసిన పాలకులు



పాదయాత్రలో సమస్యలు తెలుసుకుంటున్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** కాలనీ ప్రజలు సమస్యలతో సతమత మారుతుంటే పాలకులు సమస్యలను గాలికి వదిలేసారని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాచైతన్య పాదయాత్రలో భాగంగా కొత్తపేట డివిజన్ సమతాపురి కాలనీ, బాలాజీనగర్, మోహన్‌నగర్, జనప్రియక్వార్టర్స్, ప్రజయ్‌నివాస్, సిటిఓ, నాగేశ్వరరావుకాలనీ, కొత్తపేట గ్రామం, న్యూమారుతినగర్, సత్యనగర్‌లో పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జక్కిడి మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిపాలలో కొత్తపేట డివిజన్ అధోగతిగా మారిందని విమర్శించారు. శ్రీరామలింగేశ్వరకాలనీ, శ్రీనివాస్ కాలనీలో మాస్టర్‌ప్లాన్‌లో స్థలాలు ఓపెన్‌జోన్ సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యేకు, అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదన్నారు. మూసినది ప్రాంతం కబ్జాఅవుతుంటే అధికారులు, ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మూసి నుంచి వచ్చే దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసి సుందరీకరణ ఎక్కడికి పోయిందని, మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థ దరిద్రంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుకునూరు శశిధర్‌రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, యరమల రాంరెడ్డి, లింగాల భాషాగౌడ్, సంగీత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు వెంటనే పరిష్కరించండి : పవన్



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్యలువెంటనే పరిష్కరించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. కొత్తపేట గ్రామం బస్తీ దావకాన వద్ద నూతన రోడ్డు నిర్మిస్తుండగా డ్రైనేజీ పైప్లైన్ పగలడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో సమాచారం తెలిసిన కార్పొరేటర్ మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. డ్రైనేజీ పొంగిపొర్లుతుండడంతో నడవలేని పరిస్థితిలో నెలకొన్నాయని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో ఫోన్లో సంప్రదించి గత వారంరోజులుగా డ్రైనేజ్ మురుగునీరు రోడ్లపై పారుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని, వెంటనే కూలిపోయిన డ్రైనేజ్ మ్యాన్‌హోల్‌ను అధికారులు సమన్వయంతో మరమ్మత్తులు చేసి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు మహేష్, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో యువత భవిత : అందెల

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం ఆలంబిస్తున్న విధానాలతో యువత భవిత అంధకారంగా మారిందని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములుయాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగ, ఉపాధి కరువు, నిరుద్యోగ భృతి లేక యువత భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందని అన్నారు. గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, మద్యంమత్తులో యువత, కుటుంబాలను సర్వనాశనం చేస్తున్న బీఆర్ఎస్ సర్కార్‌కు గుడ్‌బై చెప్పాలని పిలుపునిచ్చారు. గల్లీకో బెల్ట్‌షాపు, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా విక్రయిస్తుంటే ప్రభుత్వం కళ్లు మూసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్‌రెడ్డి, ముంతా రాములు, సిద్దా ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ క్రీడా మైదానంలో సదుపాయాలు : కార్పొరేటర్ చేతన

**ఉప్పల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్‌లో కొత్తగా పిల్లలకు క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు హబ్సిగూడ ఎస్ఆర్ అపార్ట్‌మెంట్, రవీంద్రనగర్ జిమ్, సాయిబాబా టెంపుల్ తదితర ప్రాంతాల్లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓపెన్ జిమ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని, వాకింగ్ ట్రాక్ సదుపాయాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లలకు ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని, చెత్తా చెదారం లేకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుబిడి ఎఇ నరసింహారావు, స్పోర్ట్ ఇంచార్జీ వెంకట్‌రెడ్డి, అనిల్, బిజెపి నాయకులు సంజయ్‌పటేల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.